


# చీకటి కథ

కొండపనేని ఉమామహేశ్వరరావు

అది అమావాస్య రాత్రి.

చిమ్మచీకటి.

లోకంకోసం దాని సేవ.

విశ్రాంతికొరకు ఎదురుచూపు.

అప్పుడే బస్ దిగి చీకట్లో నడచి వస్తున్నాడు అతడు. బస్ దిగి కొంత దూరం నడచి రైలుపట్టాలు దాటి మరి కొంతదూరం నడిస్తే అతడు పుట్టిన ఊరు, అతడుండే ఇల్లు.

తనతోపాటే ఎవరో బస్ దిగినట్లు లీలగా అతడికి గుర్తు. ఎవరూ కన్పించరేం? అనుకుంటూ చుట్టూ చూశాడు.

ఎవరూ లేరు. అంతా చీకటి.

అలాగే వెళ్తున్నాడు. కాసేపటికి అడుగుల శబ్దం. అతడితోపాటే ఎవరో బస్ దిగారన్నది ఖాయం వాళ్ళు తనతోపాటే నడుస్తున్నారన్నదీ మరీ ఖాయం. వెనుదిరిగి చూశాడు. ఎవరూ కన్పించలేదు. అడుగుల శబ్దం మాత్రం మరింత దగ్గరలో విన్పిస్తోంది. మరి కొంతదూరం ఇద్దరూ నడిచారు. ఓ ఇంటిలోనుండి సన్నని వెలుగు రోడ్డుమీదపడి మట్టిరోడ్డు మీదపడి మాయమవుతోంది. లీలగా నీడలు కన్పిస్తాయి ఆ వెలుగులో. ఆ వెలుగును

ఇద్దరూ దాటారు. లీలగా రెండో వ్యక్తి స్త్రీయని గుర్తించాడు. అంతేకాదు, పాపో బాబో ఆమె చంకలో ఉన్నట్లు కూడా అతడి పరిశోధనా ఫలితం.

ఎవరూ లేని ఒంటరి సమయం. వాళ్ళిద్దరే వున్న తుంటరి సమయం. అతడి పిచ్చివయసు, దేనికోసమో తపిస్తున్న వెధవ మనసు. ఏవేవో ఆలోచనలు అతడి బుర్రనిండా ముసురుకున్నాయి.

మరికొంత ముందుకు నడిచారు ఇద్దరు.

రోడ్డు ప్రక్కనే ఓ కాకా టీకొట్టు దగ్గర పెట్రోమాక్స్ లైట్ గుడ్డిగా, నీరసంగా వెలుగుతూంది. ఆ వెలుగులో మనుషులను గుర్తించవచ్చు. అతడి హృదయానికి సంతోషమైంది. ఆమెను పరిశీలనగా చూశాడు. ఆమె తనకు కొత్త కాదు. తనతోపాటే బస్సెక్కింది. బస్సెక్కిన దగ్గర్నుండీ తను ఆమెను చూస్తూనే వున్నాడు. ఆమె తనను చూస్తూనేవుంది.

వెలుగు దాటిపోయింది. మళ్ళీ చీకటి.

ఈ లోకంలో వెలుగుకన్నా చీకటికే విలువ ఎక్కువ. చెడిపోయిన ఆడదానికీ, దెబ్బతిన్న మగవాడికీ చీకటి అవసరం చాలా ఉంది. తొందరపెడ్తున్న వయసు పోరు తీర్చుకోడానిక్కి, ముసలి మొగుడు యివ్వలేని ఆనందాన్ని డబ్బుపెట్టి కొనుక్కోడానిక్కి, అందాన్ని పణంగా పెట్టి కడుపును నింపుకోడానిక్కి, ఇంకా ఎన్నిటికో చీకటి చాలా అవసరం. అసలు ఈ పిండం ప్రాణం పోసుకుంది ఈ చీకట్లోనే. అందుకే చీకటికి అమిత విలువ.

"ఏఁవండి!"

"....    ...."

"మీదే వూరు?"

"ఏదో వూరు."

"అంటే?"

"మీకెందుకు?"

"మీరు చెప్పాలి."

"ఎందుకని?"

"నేను అడిగాను కాబట్టి."

"అందుకే చెప్పనంటున్నాను."

ఇద్దరూ నిశ్శబ్దంగా నడుస్తున్నారు.

ఆమె మనసులో ఏదో ఆలోచన! ఏదో కావాలి! ఇది తొలిసారి కాదు. అయినా కావాలి! తన ఇల్లు రైలుపట్టాలు దాటిం తర్వాత చాలా దూరం ఉంది. ఈ చీకట్లో అంత దూరం నడవాలంటే భయం. ఇంకా నయం ఈయనెవరో తోడు వస్తున్నారు. లేకపోతే నేనూ, నా బాబూ ..? కాని ఏ విఁటో ఈయన నన్నేదో అడుగుతున్నారు. ఏం చెప్పాలి? ఏదో చెప్పాలనే ఉంది. భర్త పోయి సంవత్సరమయింది. అప్పట్నుంచీ తను ఎలాంటి సుఖమూ ఎరుగదు. బాబును ఆ చేతిలోనుండి ఈ చేతిలోకి మార్చుకుంది. అతడు తనను కోరుతున్నాడన్న ఆలోచన ఆ మార్పుకు కారణం కావచ్చు.

"ఇదే మా వూరు."

"ఎక్కడ మీ ఇల్లు?"

" ...వీధి చివర."

"ఒంటరిగా వస్తున్నారు!"

"ఏం చేయను?"

"మీ భర్త?"

"పోయారు."

"అయ్యో పాపం!"

"సానుభూతి అక్కర్లేదు."

"ఎవరూ లేరు. నేనే ఇప్పుడు ఈ బాబుకి అమ్మను."

"ఇంట్లో కూడా ఒంటరి అన్నమాట."

"అంతేగా ...!"

"నాదో కోరిక."

".... ......."

"మీరు నాకు కావాలి!"

"ఎందుకు?"

"అర్థంలేని ప్రశ్న!"

"అందుకేనా!"

"అని ఎలా చెప్పను?"

"అసలు నన్నా విధంగా ఎందుకూహించుకున్నారు?"

"ఇష్టమై కూడా బెట్టుచేయడం ఆడదాని లక్షణం అనుకుంటాను."

"ఇష్టమని ఎలా తెల్సు?"

సమాధానం లేదు.

ఆమె తన పైటకొంగు తీసి బాబుకు కప్పింది. తన వూహ నిజం. అతడిదీ, తనదీ ఒకే ఆలోచన.

తను "ఊఁ" అంటే!

ఆమె ఆలోచన అతడి కర్థమైంది. బహుశా ఒప్పుకోవచ్చు. ఇంకా రైలు పట్టాలు రాలేదు. ఏమిటీ? ఈ కాస్త దూరం ఇంత దూరం నడిచాము. అతడి మెదడులో ఆశ్చర్యం.

ఇంకా నిశ్శబ్దంగానే నడుస్తున్నారు. నిశ్శబ్దం బద్దలయ్యింది.

"ఏమిటి?"

"ఎప్పుడు?"

"ఇప్పుడే!"

"ఇక్కడే!"

"అంటే?"

"నా వెంటరా!"

ఇద్దరూ నడిచారు. ఆమె తలవంచుకుంది. తను చేయబోయేది తప్పు. తెల్సు. ఏం చెయ్యాలి? చాలా చిన్న వయసు తనది. కోరికలన్నీ తీరకముందే భర్త పోయాడు. ఇంతకన్నా తనేం చెయ్యాలి? అతడ్ని చూసిందగ్గర్నుండి మనసు మరెక్కడకో పోతోంది.

అతడిదీ తన వూరేనట. మరి ఇన్నాళ్లూ కన్పించలేదేం? ఏమో మరి?

అతడు అనుకున్నచోటకు చేరాడు.

పట్టాలు కాళ్ళకు తగిలాయి. లెవల్ క్రాసింగ్‌కు ప్రక్కనే చిన్న బంగాళా పెంకుటిల్లు. లోపలికి వెళ్ళారు. అక్కడ ఎవరూ లేకపోవడం తన అదృష్టం అనుకున్నాడు.

"ఇక్కడా?"

"అవును."

"ఎవరైనా వస్తే?"

"ఎవరూ రారు."

"ఎలా?"

"ఏం?"

"చేతిలో బాబు!"

"అవును." అతడు ఆలోచించాడు. బుర్ర చకచకా పనిచేసింది. ఆమె చేతుల్లో నుండి బాబును తీసుకున్నాడు.

అక్కడే వున్న వరండాలో బాబును కూర్చోబెట్టి బాబు చేతికి చిన్న కర్ర ఇచ్చాడు. ఆ చిన్న కర్రతో బాబు ఆడు




ోవాలన్నది ఆతడి అర్థంలేని ఆలోచన

ఈ పనులన్నీ ఆ చీకట్లో ఎలా చేస్తున్నాడన్న ప్రశ్నకు అర్థంలేదు చాలా కాలం తర్వాత తన వయసు పొంగుమీద ఏళ్ళు చల్లపోతున్నాడు అంతే

తిరిగి ఆమెను చేరాడు

డీసెల్ ఇంజన్ రొద చేసుకుంటూ, భీకరంగా అరుచుకుంటూ, వాళ్ళున్న పెంకుటిల్లును అదరేస్తూ చీకటిని చీల్చుకుంటూ వెళ్ళిపోయింది

ఆ ఇద్దరి కోరికా తీరింది

ఇద్దరూ బయటకు వచ్చారు

ఆమె చీకట్లో బాబు కోసం వెతికింది బాబు ఎక్కడా కన్పించలేదు ఎక్కడ బాబు? పిలిచింది, పెద్దగా, ఇంకా పెద్దగా, అరిచింది పెద్దగా, ఇంకా పెద్దగా ఆమె అరుపుల్లో దూరంగా వెళ్తున్న డీసెల్ రైలు శబ్దం మాయమైంది

అతడు కూడా వెతికాడు బాబు కోసం. రైలుపట్టాలమీద కూడా. కాళ్ళతోనే కాదు, చేతుల్తోకూడా, అక్కడే కాదు అటూ ఇటూ కూ(డా)

ఏదో చేతికి తగిలింది ద్రవంచిక్కగా అసహ్యంగా, మరికొంత దూరంలో నిర్జీవ శరీరం చల్లగా, తడితడిగా, బాబు చనిపోయాడు రైలు క్రిందపడి అని చెప్పలేక చెప్పాడు ఆమెతో తర్వాత నిస్సంగా, భారంగా సిగ్గునిండిన మనసుతో, కోరిక తీరి తేలికపడిన తనువుతో వెళ్ళిపోయాడతడు.

ఆమె ఏడ్చింది. మామూలుగాకాదు. రైళ్ళు ఎక్కడివక్కడ ఆగిపోయేంత దీనంగా

ఆరునెలలు కాలగర్భంలో కలిసి పోయాయి. అతడి స్థితిలో ఎంతోమార్పు అతడి కళ్ళు ఎప్పుడూ ఏదో వెతుకు తుంటాయి ఎక్కడా కన్పించని ఆమె కోసం, ఇప్పటికే ఏడుస్తున్న ఆమె కోసం

ఆ వీధి రోజుకోసారన్నా వెళ్ళొస్తుండే వాడు. ఆనాటి మధురానుభూతులు, ఆ భయంకర రాత్రి తాలూకు విషాదఛాయలు ఆ ముఖంలో ఇంకా అలానే ఉన్నాయి. ఆమె ఆ రోజు కన్పించింది మామూలుగా కాదు ఆ రాత్రి అనుభూతులు తాలూకు ఆరునెలల బరువును మోస్తూ ఆ ముఖం నిండా ఆ రాత్రి తాలూకు చీకటి ఛాయల దైన్యం.

ఆమె స్థితిలోనూ ఎంతో మార్పు

బ్రతుకంతా తెలియని వెలితి

భర్త చనిపోయిన స్త్రీ పిల్లన్ని కనబో తుంటే, ఈ జనాభాలో మరో సంఖ్యను కలపబోతుంటే ఈ సంఘం ఒప్పుకోదు. సమాజం నుండి వెలివేస్తుంది.

ఊరికి దూరంగా గుడిసెలోకి మారింది ఆమె సంసారం. అక్కడైనా ప్రశాం తంగా ఉందామని.

చాటుగా ఎన్ని తప్పులైనా చెయ్యొచ్చు ఒప్పుకుంటుంది సంఘం చీకటి తప్ప యినా అందరికీ తెలిస్తే క్షమాభిక్ష దొర కదు. ఫలితం అనుభవించాల్సిందే

ఆమె జీవితంలో ఎంతో మార్పు మొదటిబాబు ఎలా చనిపోయినాడన్న ప్రశ్నకు, మరోసారి గర్భం ఎవరి వలన అన్నప్రశ్నకు ఇంతవరకు ఆమె జవాబు ఎవరికీ చెప్పదుకూడా


ఆమెకు బాబు పుడ్తే బాగుండు. అతడి వింతకోరిక. తనవలన చనిపోయిన బాబు తిరిగి తనవలనే మరో బాబు ఆమెకు. అదీ సంతోషంగా ఉంది అతనికి. అందుకే ఆరునెలల తర్వాత అతడికి తిరిగి హృద యానందం తనకు శారీరక సుఖాన్ని అందించిన ఆమెకు అతడందిస్తున్న హృదయపూర్వక బహుమతి

మళ్ళీ మూడు నెలలు గడిచాయి. గడి చాయి ఆమె ప్రసవించింది ఈసారి పాప పుట్టింది. ఆ పాపకు ఈ సంఘంలో స్థానం ఉంటుందా'

ఏమో!

ఆలోచనలేదు అదే వుంటే ఈ కధ వుండేదికాదు.

వెలుగులో జరిగే కధలే మనం విన గలం కాని చీకటిలో కూడా ఎన్నో కధ లున్నాయని ఎంతమందికి తెలుసు? అలాంటి చీకటి కధల్లో ఇదీ ఒక కధ ఇలాంటి కధలను భరించగలశక్తి ఎంత మందికి ఉంటుంది!



జ్యోతి